శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, జూన్ 2ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి సోమవారం సాయంత్రానికి 390 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 41.923టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 50, ఎన్ఎఫ్‌సికి 300 , పెన్నా డెల్టాకు 3150 కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 94.619 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## చదువుల తల్లికి విపిఆర్ ఫౌండేషన్ చేయూత



**కోవూరు, జూన్ 2, ప్రభాతవార్త :** అసలే నిరుపేద కుటుంబం. రోడ్డు ప్రమాదంలో తండ్రి చనిపోయాడు. చిన్న అంగడి పెట్టుకొని కాపురాన్ని నెట్టుకొస్తున్న తల్లికి కూతురి చదువు భారంగా మారిన పరిస్థితులలో విపిఆర్ ఫౌండేషన్ ఆపన్న హస్తం అందించి 50 వేల ఆర్థిక సహాయం అందించింది. నెల్లూరు నగర శివార్లలోని కనుపర్తిపాడు సమీపంలోని ఇందిరమ్మ కాలానికి చెందిన పి గాయత్రి విపిఆర్ విద్యా సంస్థలో 10 వ తరగతిలో 587 మార్కులు సాధించి తన ప్రతిభను చాటుకుంది. తండ్రి కృష్ణారావు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పై చదువులు చదివించాలన్నా వేలకు వేలు ఫీజులు చెల్లించే ఆర్థిక స్తోమత తల్లి ఝాన్సీకి లేదు. 10 వ తరగతి వరకు ఉచిత విద్య అందించిన విపిఆర్ ఫౌండేషన్ ద్వారానే ఇంటర్మీడియట్ చదువుకు ఆర్థిక సహాయం ఆశించి తన కుమార్తెను చదివించలేని తన దయనీయ పరిస్థితిని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారిని కలిసి చెప్పుకుంది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హరనాథ్ పురం నారాయణ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుకుంటానన్న విద్యార్థిని గాయత్రికి ఫీజు ఖర్చులకు గాను విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 50 వేల చెక్కు అందించారు. 10 తరగతి వరకు ఉచితంగా చదివించిన విపిఆర్ ఫౌండేషన్ పై చదువులకు కూడా ఆర్థిక సహాయం అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తన కుమార్తె చదువులకు 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారికి విద్యార్థిని గాయత్రి ఆమె తల్లి ఝాన్సీ కృతజ్ఞతలు తెలిపారు.

## టీటీడీ చైర్మన్‌కు ఎమ్మెల్యే ఆహ్వానం



**వింజమూరు, జూన్ 2 ,ప్రభాతవార్త** తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బీఆర్ నాయుడుని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, దుత్తలూరు మండల నర్రవాడ గ్రామంలోని శ్రీశ్రీ వెంగమాంబ పేరంటాలు బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం పలికారు. వెంగమాంబ ఆలయ ధర్మకర్త పచ్చవ వెంకటేశ్వర్లు నాయుడు ఆధ్వర్యంలో ఈనెల 15 నుండి 19 వరకు జరుగు శ్రీ వెంగమాంబ పేరంటాలు బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానించినట్లు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. ఎమ్మెల్యే ఆహ్వానం మేరకు ఈనెల 18వ తేదీన అమ్మవారిని దర్శించుకుంటానని ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారన్నారు. అదే విధంగా శ్రీ వెంగమాంబ ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. అమ్మవారి ఆలయానికి అన్ని విధాల సహకరిస్తానని బీఆర్ నాయుడు తెలిపారు. హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మల్లంపాటి గురవయ్య నాయుడు, బాబురావు తదితరులు ఉన్నారు.

## పదిలక్షల సిమెంట్ రోడ్డుకి శంకుస్థాపన చేసిన

### చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా



**బుచ్చి జూన్ 2 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలోని 13 వవార్డులో కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయు దు నేతృత్వంలో పది లక్షల రూపాయాలతో సిమెంట్ రోడ్డుకి శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, పట్టణ టిడి అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టెంకాయ కొట్టి రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ మాట్లాడుతు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో నుడా నిధుల నుండి 10 లక్షల రూపాయాలతో ఈ రోడ్డు నిర్మాణం మంజూరు చేయడం జరిగిందని అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు మాట్లాడుతు 13 వవార్డులో రోడ్డు డౌన్ అయి నీళ్ళు నిలబడతుండేవని ఆ విషయాన్ని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళగా ఆమె వెంటనే స్పందించి నుడా నుండి 10 లక్షల రూపాయాలు నిధులు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి రాజకీయాలలోకి సేవ చేసేందుకే వచ్చారని అన్నారు. వారి నేతృత్వంలో జిల్లాలో అనూహ్య రీతిలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. అనేక మందికి డబ్బులు ఉన్నా దాతృత్వ గుణం కొంతమందికి మాత్రమే ఉంటుంది. అటువంటి వారే వేమిరెడ్డి దంపతులు అని అన్నారు. 13 వవార్డులో మరో రోడ్డు నిర్మాణానికి 20 లక్షల రూపాయాలు నిధులు అవసరమౌతాయని ఆ నిదులు మంజూరు విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్ళనున్నట్లు తెలిపారు. నగర పంచాయితీ అభివృద్ధికి సహకారం అందిస్తున్న వేమిరెడ్డి దంపతులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నెల్లూరు దయాకర్‌రెడ్డి, వల్లెపు దశరదకుమార్, వెంకటేశ్వర్లురెడ్డి, రమేష్, సందాని, ఉమా సచివాలయం అధికారులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ సహాయనిధికి

## లక్ష రూపాయల విరాళాన్ని అందించిన నూనె



**నెల్లూరు, జూన్ 2, ప్రభాతవార్త-విద్య :** జనసేన పార్టీ సహాయనిధికి ఆపార్టీ జిల్లా కోర్ కమిటీ సభ్యులు నూనెమల్లిఖార్జున యాదవ్ రూ. లక్షను విరాళంగా అందించారు. సోమవారం మంగళగిరిలోని ఆ జనసేన పార్టీ ప్రధాన కార్యాయంలో ఎమ్మెల్సీ నాగబాబు ఆధ్వర్యంలో లక్ష రూపాయల చెక్కును అందజేశారు. నూనె మాట్లాడుతు కార్యకర్తల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న ఏకైక పార్టీ తమదే నని కొనియాడారు. తమనతోపాటూ బోనుబోయిన ప్రసాద్, చెదలవాడ హరీష్, మృదుల అనిల్‌లు ఒక్కొక్కరు రూ లక్ష చొప్పున సహాయనిధికి అందించటం గర్వకారణమన్నారు. తమ పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ సూచనల మేరకు ఈ సహాయాన్ని అందించటం జరిగిందన్నారు. నాయకులు గునుకుల కిషోర్, కాకు మరుళీ, చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రవి, ఆఫీస్ ఇన్‌చార్జ్ జమీర్, గుర్రం కిషోర్, శర్మ, ప్రశాంత్‌గౌడ్, నందిని, తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటి జెఇఇ ఫలితాల్లో నారాయణ విజయధుందుభి



**నెల్లూరు, జూన్ 2, ప్రభాతవార్త-విద్య :** సోమవారం విడుదలైన జాతీయస్థాయి ఐఐటి జేఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో నగరంలోని స్థానిక నారాయణ ఐఐటి అకాడమీ విద్యార్డులు జాతీయస్థాయిలో ఫలితాలు సాధించి విజయదుంధుబి మోగించారు. ఓపెన్ క్యాటగిరీలో ఎం.మధుకిరణ్133వ ర్యాంకు, కే.పూర్వజ్322 వ ర్యాంకు, జి.సంతోస్1361, బి.భానురిషిక్ 1563, ఎం. అఖిలేష్2323, ఇ.యశ్వంత్‌బాబి2481, జిసాయి సాత్విక్2517, కే.అశ్రిత2758, కే.హర్షవర్ధన్‌రెడ్డి 2760, చుండి శశిజ్ఞాన కౌషిక్‌రెడ్డి 3129, జి.హితేష్ అభిషేక్3292, కే.భాను సుజిత్3446, జే.మేఘన3756, ఎం.హేమంత్‌సాయి 4722, ర్యాంకులు సాధించి సత్తాచాటారు. ఈస దర్భంగా స్థానిక కళాశాలలో ర్యాంకర్లకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతు తమ విద్యార్డులు జాతీయస్థాయి ఓపెన్ ఫలితాల్లో 1 నుండి 10లోపు ఐదు ర్యాంకులను సాధించి సత్తా చాటటం జరిగిందన్నారు. అలాగే 150 ర్యాంకుల లోపు 1, 2000 లోపు ర్యాంకుల్లో 4మంది, 3వేలలోపు 9మంది, 5వేలలోపు 56మంది అర్హత సాధించటం జరిగిందన్నారు. ఇంతటి విజయాలు సాధించేందుకు కృషిచేసిన అందరికి ఆయన శుభాకాంక్షలుతెలిపారు. అనంతరం ర్యాంకర్లకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్స్, కోర్‌డీన్స్ , డిజిఎంలు, ఏజిఎంలు, ప్రిన్సిపాల్స్, అద్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## అర్జీలకు సత్వర పరిష్కారం

### - ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 402 అర్జీలు
### - మైపాడు లో జరిగే యోగాంధ్ర కార్యక్రమంను జయప్రదం చేయాలి
### - జిల్లా ఇంచార్జి కలెక్టర్ కే.కార్తీక్



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 2, ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని అధికారులను జిల్లా ఇంచార్జి కలెక్టర్ కె. కార్తీక్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టర్, ఇతర అధికారులతో కలసి నిర్వహించి పలు సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్న దృష్ట్యా, సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా రీఓపెన్ అవుతున్నటువంటి కేసులలో రెవిన్యూ అధికారులు అత్యంత జాగ్రత్తగా పరిష్కారం చూపాలన్నారు.

**ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 402 అర్జీలు**

సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 402 అర్జీలు అందాయి. వీటిలో ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించి 169, పోలీస్ శాఖకు 47, మున్సిపల్‌శాఖకు సంబంధించి 38, సర్వేకు 29 పంచాయతీరాజ్ శాఖకు 23 అర్జీలు అందాయి.

**మైపాడులో జరిగే యోగాంధ్ర కార్యక్రమంను జయప్రదం చేయాలి** జూన్ 21 న 11 వ అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా ప్రజలందరిని భాగస్వామ్యం చేయాలనే తలంపుతో జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మైపాడు బీచ్‌లో జరుగు యోగాంధ్ర కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కార్తీక్ కోరారు. నెల్లూరు స్వర్ణాల చెరువు వద్ద ఈ మధ్య జరిగిన యోగాంధ్ర కార్యక్రమంను జయప్రదం చేసినట్లుగానే మంగళవారం మైపాడు బీచ్‌లో జరిగే కార్యక్రమం సైతం ఘనంగా జరిగేందుకు అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ ఉదయభాస్కర్, డ్వామా పిడి గంగా భవాని, డి ఆర్ డి ఎ పిడి నాగరాజ కుమారి, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుజాత, హార్టికల్చర్ ఏడి సుబ్బారెడ్డి, విద్యుత్ ఎస్ ఈ విజయన్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం - ఎంపీ వేమిరెడ్డి



**కొడవలూరు, జూన్ 2, ప్రభాతవార్త** రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలు ప్రవేశపెట్టడం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యమని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. వేమిరెడ్డి దంపతులకు మండలం కమ్మ పాలెం, నాయకులు ఘన స్వాగతం పలికారు. టిడిపి ఆధ్వర్యంలో 1500కు పైగా వైసిపి నాయకులు వేమిరెడ్డి దంపతుల సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వైకాపా బెల్లం వెంకయ్య నాయుడు, గరిక మస్తానయ్య, ధర్మారెడ్డి పాళెం ఎంపీటీసీ ఉరుటూరు శేషమ్మ, కమ్మపాళెం సర్పంచ్ చౌటూరు లక్ష్మయ్య, రెడ్డిపాళెం కు చెందిన వైసిపి నాయకులు నీలకంఠం శ్రీధర్ రెడ్డి, కమ్మపాళెం ఎంపీటీసీ పీరం అరుణకుమారి, రామన్నపాలెం సర్పంచ్ కాకి శ్రీనివాసులు టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి మాట్లాడుతూ మంచోళ్ళు వైసిపిలో వుండలేరన్నారు. దైవ నిర్ణయం మేరకే తాము తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ముఖ్యమంత్రి అభివృద్ధికి మారు పేరుగా అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల సమర్థత ఆయనకే సాధ్యమన్నారు. సంక్షేమ పాలనకు ఆకర్షితులై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు టిడిపి వైపు చూస్తున్నారని తెలిపారు. పాత కొత్త నాయకుల మధ్య సమస్యలేమైనా ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులకు హితోపదేశం చేశారు. అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి, మంత్రి లోకేష్ బాబు సంక్షేమ విధానాలకు ఆకర్షితులై వైసిపి వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరిన నాయకులకు ధన్యవాదాలు తెలియచేసారు. ప్రజలుకు ప్రభుత్వానికి మధ్య నాయకులు వారధిగా వుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. తన పట్ల నమ్మకం వుంచి తన వెంట రాజకీయ ప్రయాణం చేస్తున్న నాయకులకు అండగా ఉంటామన్నారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రజలతో మమేకమై పని చేసే నాయకులకు అండగా ఉంటాం, సహజ వనరులు, ఇఫ్కో, మిధాని లాంటి పారిశ్రామిక సంస్థలున్న కొడవలూరు మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. వైసిపి నుంచి టిడిపిలోకి చేరిన బెల్లం కొండయ్య మాట్లాడుతూ తాను ఎన్నికలలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి సహకరించక తప్పు చేశానని తనను క్షమించాలని బహిరంగ సమావేశంలో తెలిపారు. తన జీవితాంతం ప్రజలకు నిస్వార్థ సేవ చేస్తున్న వేమిరెడ్డి అడుగు జాడల్లో నడుస్తానన్నారు. టిడిపిలో చేరిన పలువురు నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు అభివృద్ధి విధానాలు, వేమిరెడ్డి దంపతుల నిస్వార్థ సేవా కార్యక్రమాలకు ఆకర్షితులమై టిడిపిలో చేరుతున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొడవలూరు మండల టిడిపి



అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, బుచ్చిరెడ్డి పాళెం టిడిపి అర్బన్, రూరల్ టిడిపి అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, మండల ఇంచార్జ్ ముంగమూరు శ్రీహరి రెడ్డి, బెజవాడ జగదీష్, జిల్లా ఉపాధ్యక్షులు కరకట మల్లికార్జున్, విడవలూరు టిడిపి మండల అధ్యక్షులు శ్రీహరి రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, జొన్నవాడ ఆలయ మాజీ ఛైర్మెన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, మోర్ల మురళి, బెల్లం నగేష్, కోడూరు సుధాకర్ రెడ్డి, భూలోక విజయ్ కుమార్, జొన్న శివకుమార్ , కోవూరు వెంకీ, రాపూరు మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యాలయాలు జ్ఞానం పంచే సరస్వతి నిలయాలు కావాలి : ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



**కొడవలూరు, జూన్ 2 ప్రభాత వార్త** విద్యను వ్యాపారంగా కాక, ఒక సేవగా చూడాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. మండలం నార్త్ రాజుపాళెం జాతీయ రహదారిపై ఉన్న జీవన జ్యోతి జూనియర్ కళాశాలను తిరుమల తిరుపతి దేవస్థానం పలక మండలి సభ్యురాలు, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి పున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గ పరిధిలోని జీవన జ్యోతి జూనియర్ కళాశాల ప్రారంభం కావడం ఈ ప్రాంత విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా వుంటుందన్నారు. విద్య అనేది మనిషి జీవితాన్ని మార్చగల అత్యంత శక్తివంతమైన ఆయుధమన్నారు. ఈ జూనియర్ కళాశాల ద్వారా పరిసర ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యా సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. విద్యార్థులను పాఠ్య పుస్తకాలకే పరిమితం చేసి చదువుకునే యంత్రాల్లా కాకుండా క్రీడా నైపుణ్యాలలో శిక్షణ యిచ్చి వారి ప్రతిభను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీవన జ్యోతి జూనియర్ కళాశాల చైర్మన్ అమర్నాథ్ రెడ్డి, ప్రిన్సిపాల్ అనిల్ కుమార్, ఏవో ఓబులేష్, టిడిపి నాయకులు బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, యువ నాయకులు బండి కిరణ్ కుమార్, కోవూరు వెంకీ, తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరం ప్రజాసేవలోనే ఉంటా : ఎమ్మెల్యే



**కావలి, జూన్ 2, ప్రభాతవార్త** కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి, ప్రజల కష్టాలను తొలగించడానికి నిరంతరం ప్రజాసేవలోనే ఉంటానని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలియచేశారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు. కావలి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో ప్రజలు గెలిపించి జూన్ 4వ తేదీకి ఏడాది పూర్తిఅవుతుందని తెలియచేశారు. గతంలో విధ్వంసాల నుండి అభివృద్ధివైపుకు పయనిస్తున్నామని ఈ సంవత్సరకాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజాసంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలియచేశారు. కూటమి ప్రభుత్వంలో సంవత్సరకాలంలోనే ఎంతో అభివృద్ధి సాధించామని తెలియచేశారు. ఏడాదికాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై అలాగే గత 5 సంవత్సరాలకాలంలో కావలి మున్సిపాలిటీకి జరిగినటువంటి విధ్వంసం మీద జూన్ 3వ తేదీ మంగళవారం ఉదయం 10:30 గంటలకు కావలి పట్టణంలోని దొడ్ల మనోహర్‌రెడ్డి, నారాయణ కళ్యాణమండపం నందు ప్రజంటేషన్ ఇస్తున్నామని తెలియచేశారు. పురప్రముఖులు, వివిధపార్టీల నాయకలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాసంఘాలు, మీడియావారిని ఆహ్వానిస్తున్నామని తెలియచేశారు. వాస్తవాలను ప్రజలందరికి తెలియచేయాలనే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలియచేశారు. ప్రజాప్రతినిధి అంటే జవాబుదారీతనమని, మీరు వేసిన ఓటుకు ఫలితంగా ఈ ప్రాంత అభివృద్ధికి నేను కృషిచేయాలని, అందుకు గతంలో ఏమిజరిగింది, ఇప్పుడు ఏమి జరుగుతుంది అనేది ప్రజలముందు పెట్టాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగిందని తెలియచేశారు. మనదని, ఈ నియోజకవర్గాన్ని బాగుచేసుకోవాల్సిన బాధ్యతకూడా మనదేకాబట్టి అందరూ తప్పక హాజరుకావాలని కోరారు. సహృద్భావ వాతావరణంలో మనమందరం మన భవిష్యత్తుకు ప్రణాళికలు నిర్ణయించుకుందామని తెలియచేశారు.

## నిర్దేశించిన సమయంలోపు పరిష్కారాలు అందించండి కమిషనర్ వై.ఓ నందన్

**నెల్లూరు కార్పొరేషన్, జూన్ 2 ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్న ఫిర్యాదులకు నిర్దేశించిన సమయంలోపు పరిష్కారాలను అందించాలని కమిషనర్ వై.ఓ నందన్ అన్ని విభాగాల అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ నందన్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లనుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుకున్న స్థానిక సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. టిడ్కో గృహాల లబ్ధిదారులకు వివిధ కారణాలతో బ్యాంకుల నుంచి రుణాలు అందలేదని, వారు చెల్లించిన మొత్తాలను తిరిగి చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వారికి మంజూరు చేసిన గృహాలను అర్హులైన ఇతరులకు మంజూరు చేయనున్నామని కమిషనర్ తెలిపారు. అదేవిధంగా ఇంకా పూర్తికాని నిర్మాణాలను పూర్తిచేసి లబ్ధిదారులకు కేటాయించనున్నామని తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి రోడ్డు ఆక్రమణలు, అక్రమ నిర్మాణాల గురించి, మార్టగేజ్ విడుదల గురించి అర్జీలు అందుకున్నామని తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి సంభదించి రోడ్లు, డ్రైను కాలువల నిర్మాణం, సివిల్ వర్కులు, వీధి దీపాల ఏర్పాటు తదితర సమస్యలను అందుకున్నామని తెలిపారు. రెవెన్యూ విభాగం నుంచి అసెస్మెంట్ మార్పులు, నూతన ఇంటిపన్ను దరఖాస్తులు, ఇంటి పన్నులో మార్పులు తదితర అంశాలపై ఫిర్యాదులను అందుకున్నామని తెలిపారు. నగరవ్యాప్తంగా అన్ని డివిజన్లలో డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నామని, ప్రజలందరూ సహకరించాలని కమిషనర్ కోరారు. వర్షాకాలానికి సంబంధించి అవసరమైన అన్ని



ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని, వర్షపు నీరు డ్రైన్ కాలువల ద్వారా సాఫీగా ప్రవహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని కమిషనర్ స్పష్టం చేశారు. విభాగాల వారీగా ఇంజనీరింగ్ 5, హౌసింగ్ 28, టౌన్ ప్లానింగ్ 5, రెవెన్యూ 6, పబ్లిక్ హెల్త్ 3, ఏపిసిఓఎస్ 2, అకౌంట్ సెక్షన్ 3, మొత్తం 52 ఫిర్యాదులను అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ హిమబిందు, సెక్రటరీ శ్రీలక్ష్మి, మేనేజర్ రాజేశ్వరి, ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**కోవూరు, జూన్ 2 ప్రభాతవార్త :** ఎన్నికల ముందు అలవిగాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం ఏడాదిలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలకు తీవ్రస్థాయిలో వెన్నుపోటు పొడిచిందని టీడీపీ మోస పూరిత హామీలను ఎండగడుతూ జూన్ 4న నిర్వహించే వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని వైసీపీ నాయకులు పేర్కొన్నారు. మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సూచనలతో సోమవారం కోవూరులోని వైసీపీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతిపక్ష పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం, రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేయడం, వేలకోట్లు అప్పులు తెచ్చి ఒక్క సంక్షేమం కార్యక్రమం కూఆ అమలు చేయలేదన్నారు. కేవలం అలవిగాని హామీలు ఇచ్చి ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ దగాకోరు పాలనతో రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు అధోగతి పాలు చేస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు అదరగొట్టి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రజలు రెండు ప్రభుత్వాలను పరిశీలించి గతంలో వైసీపీ ప్రభుత్వంలో ఏవిధంగా హామీలు అమలు చేశారో ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకే జూన్ 4న కోవూరులో స్థానిక బజార్ సెంటర్ నుంచి ఆర్అండ్‌బీ అతిథి గృహం వరకు జూన్ 4న ఉదయం 10 గంటలకు వెన్నుపోటు దినం నిరసన ర్యాలీని చేపడుతున్నామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు పచ్చిపాల రాధా కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి, వైసీపీ సీనియర్ నేతలు వెంకటరమణారెడ్డి, బాల శంకర్‌రెడ్డి, జుబేర్ బాషా, వైసీపీ లీగల్ సెల్ న్యాయవాదులు బి. చెంచురెడ్డి, సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, కార్యాలయ ఇన్‌చార్జి కవరగిరి ప్రసాద్, నేతలు ఉన్నారు.

## స్వచ్ఛ గ్రామాలకు ప్రజలు సహకరించాలి



**కోవూరు, జూన్ 2 ప్రభాతవార్త :** గ్రామాలు పూర్తిస్థాయిలో స్వచ్ఛ గ్రామాలుగా మారేందుకు ప్రజలు సహకరించాలని ఈవోపీఆర్డీ శ్రీనివాసులు తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలో జరుగుతున్న పారిశుధ్య పనులను సోమవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు చెత్తా చెదారాలను కాలువల్లోనూ, ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త కుండీలను, చెత్త కోసం వచ్చే గ్రీన్ అంబాసిడర్ల దగ్గర ఇవ్వాలన్నారు. అదేవిధంగా పంచాయతీలకు చెల్లించాల్సి న పన్నులు సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన పారిశుధ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## గ్రీవెన్స్ డే అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు



**కోవూరు, జూన్ 2 ప్రభాతవార్త :** తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే గ్రీవెన్స్ డే అర్జీల పరిష్కారం పట్ల సంబంధిత శాఖ అధికారులు, గ్రామ రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వాటిని సకాలంలో పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ నిర్మలానందబాబా అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రజల నుంచి 3 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రీవెన్స్‌డేలో వచ్చిన అర్జీలను నిశితంగా పరిశీలించి వాటిని సకాలంలో పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా మండలంలోని అన్ని చౌక డిపోల్లో జూన్ 15వ తేది వరకు రేషన్ పంపిణీ నిరాటంకంగా కొనసాగుతుందన్నారు. ఉదయం వేళల్లో 8 నుంచి 12 వరకు.. సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు ఈ రేషన్ పంపిణీ జరుగుతుందని, కార్డుదారులు వారికి ఏ సమయంలో అనుకూలంగా ఉంటుందో ఆ సమయంలో వచ్చి తీసుకోవచ్చన్నారు.

## ప్రమాదవశాత్తు నీటిలో పడి వ్యక్తి మృతి



**ఆత్మకూరు, జూన్2ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలంలోని మహిమలూరుకు చెందిన కంచర్లవెంకటేశ్వర్లు (50) ప్రమాదవశాత్తు నీటిలో పడి ఆదివారం మృతిచెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు వెంకటేశ్వర్లు ప్రతిరోజు తమ గేదెలను మేపుకునేందుకు గ్రామ శివార్లకు, బొగ్గేరుగట్టుకు వెళుతుంటాడని ఆదివారం వెంకటేశ్వర్లు యధావిధిగా తమ గేదెలను తోలుకొని వెళ్ళగా సాయంత్రం గేదెలు మాత్రం ఇంటికి వచ్చాయని వెంకటేశ్వర్లు రాలేదని దాంతో కుటుంబ సభ్యులు గాలించగా బొగ్గేరు సమీపంలో చూడగా అక్కడ నీటిలో పడి మృతిచెంది ఉన్నాడన్నారు. మృతదేహాన్ని బంధువులు వెలికితీసి ఇంటికి చేర్చారు. గేదెలను మేపుకునే సమయంలో వెంకటేశ్వర్లు ప్రమాదవశాత్తు నీటిలోని బొందలో పడి ఊపిరాడక మృతిచెందాడన్నారు. ఈమేరకు ఆత్మకూరుపోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతుడు వెంకటేశ్వర్లుకు భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు.ఆయన మృతితో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

## కండలేరులో 40.089 టీయంసీల నీటిమట్టం



**రాపూరు, జూన్2ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జలాశయంలో సోమవారం ఉదయం నాటికి జలాశయంలో 40.089 టీయంసీల నిటిమట్టం నమెదు అయినట్లు కండలేరు ఎఇ తిరుమలయ్య తెలిపారు. జలాశయం నుండి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 2460 క్యూసెక్కులు, లో లేవల్ స్ల్యూయిస్ ద్వారా 60 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 20 క్యూసెక్కుల చొప్పున మొత్తం 2540 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రజలను మోసగించినందుకే వెన్నుపోటు దినోత్సవం



**రాపూరు, జూన్2ప్రభాతవార్త :** ఎన్నికలలో అధికారంలోకి వచ్చేందుకు మోసపూరితమైన హామీలను ఇచ్చి ఆధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఇంత వరకు ఆ హామీలను నేరవేర్చ కుండా ప్రజలను మోసగించినందుకు జూన్ 4వ తేది వెన్ను పోటు దినోత్సవం కార్యక్రమాన్ని వైఎస్ఆర్‌సిపి పార్టీ నిర్వహిస్తున్నట్లు రాపూరు మండల వైసిపి సీనియర్ నాయకుడు పాపకన్ను మధుసూధన్ రెడ్డి తెలిపారు. సోమవారం రాపూరులోని పిచ్చిరెడ్డి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు సూపర్‌సిక్స్ అంటూ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఇప్పటి వరకు కేవలం ఫించన్ తప్ప మరే పథకం అములు చేయలేదన్నారు. తల్లికి వందనం పథకంలో ఎంత మంది పిల్లలు వుంటే అందరికి రూ.15వేలు ఇప్పటి వరకు ఇవ్వలేదని, ఉచిత గ్యాస్ సిలిండర్‌లులో ఏడాదిలో ఒక్క సిలిండర్ మాత్రం ఇచ్చారన్నారు. ఆడబిడ్డకు నెలకు 1500 అమలు లేదన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకం,రైతులకు రైతు భరోసా ద్వారా రూ.20 వేలు వంటి పథకాలు ఇప్పటి వరకు అములు కాలేదన్నారు. దీంతో ప్రభుత్వం ఏర్పడి 1 ఏడాది గడిచిన సందర్భంగా ప్రజలను మోసపూరిత హామీలతో మభ్య పెట్టినందుకు నిరసగా ఈ నెల 4వ తేది రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు వెంకటగిరి నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జ్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి సారధ్యంలో రాపూరులో పెద్ద ఎత్తున వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమం నియోజకవర్గ స్ధాయిలో రాపూరులో నిర్వహిస్తున్నామన్నారు. 4వ తేది బుదవారం సిద్దలయ్య సెంటర్ నుండి రాపూరు, సైదాపురం, కలువాయి, బాలయపల్లి, డక్కిలి, వెంకటగిరి మండలాల నాయకులు, ప్రజా ప్రతినిధులతో ర్యాలీ నిర్వహించి పదకాలు అమలు చేయాలని తహశిల్ధార్‌కు వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ర్యాలికి నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం వెన్నుపోటు దినోత్సవ కరపత్రాలను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి కన్వినర్ బొడ్డు మధుసూధన్ రెడ్డి, రాపూరు ఉప సర్పంచ్ బత్తిన పట్టాభి రామి రెడ్డి, వెంకటగిరి నియోజకవర్గ డాక్టర్ సెల్ ఆధ్యక్షుడు డాక్టర్ ఖాధర్ భాషా, వంకివోలు కోటేశ్వర రెడ్డి, ఏటూరు మురళీమోహన్ రెడ్డి, బత్తిన సంజీవ రెడ్డి, నరసింహులు, రమేష్, గౌస్‌ఫీర్,పిల్లి వెంకటేశ్వర్లు, యం.సంజీవ రెడ్డి, నల్లవడ్ల గణేష్ రెడ్డి, నారాయణ రెడ్డి, మాలేపాటి రమణా రెడ్డి, దమ్మాయి రమణయ్య, మదిరా సుబ్బయ్య, పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు వున్నారు.

## నేడు విద్యుత్‌కి అంతరాయం

**సీతారామపురం జూన్ 2 ప్రభాతవార్త :** సీతారామపురం 33 కెవి ఫీడర్‌లో చెట్లు తొలగించుటకు,లైన్ మరమ్మత్తుల కారణంగా సీతారామపురం,కుర్రపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిదిలో నేడు మంగళవారం ఉదయం 6 గంటల నుండి మద్యహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏఇ శ్రీహరి తెలిపారు.కావున విద్యుత్ వినియోగదారులు రైతులు సహకరించాలని ఆయన కోరారు.

## నరసింహ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శ



**లింగసముద్రం, జూన్ 2, ప్రభాతవార్త :** మండలంలోని జంపాలవారిపాలెం గ్రామంలో రెండు రోజులు క్రితం తోపూరి నరసింహం హత్యకు గురి కాక, ఆయన కుమారుడు రమేష్, ఇతర కుటుంబ సభ్యులను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం ఉదయం పరామర్శించారు. హత్యకు సంబంధించి కుటుంబ సభ్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు నాగేశ్వరరావు సూచించారు.

## 50శాతం సబ్సిడీతో పచ్చిరొట్టె విత్తనాలకు రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోండి



**ఉదయగిరి, జూన్ 2, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని గుడి నర్వ రైతు సేవ కేంద్రంలో రైతులకు విత్తనాలు పంపిణీ చేసిన వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాలు కావాల్సి న రైతులు మీ దగ్గరలోని రైతు సేవ కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఉదయగిరి మండల వ్యవసాయాధికారి ఆంజనేయులు నాయక్ తెలిపారు. ఇందులో 50 శాతం రాయితీలో పచ్చిరొట్ట విత్తనాలు ఇస్తున్నట్లు తెలిపారు. జిలుగులు ఒక కేజీ 123 రూపాయలు పూర్తి ఖరీదు కాక రైతుకి 61 రూ50పైసలు ఇస్తామని పిల్లి పెసర 180 రూపాయలు ఉండగా సబ్సిడలో రైతులకు 90 రూపాయలకే అందిస్తున్నామని తెలిపారు. ఈ పచ్చి రొట్టె విత్తనాలు కావాల్సి న రైతులు రైతు సేవా కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ శాఖలను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకొని డబ్బులు కట్టి వెంటనే రైతులు విత్తనాలను పొందాలని కోరారు.

## భవన నిర్మాణ కాంక్రీట్ పనుల పరిశీలన



**ఉదయగిరి, జూన్ 2, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి ఎంపీడీఓ కార్యాలయ భవనం నిర్మాణ పనులను సోమవారం పంచాయతీ రాజ్ డీఈఈ మనీ కుమార్ పరిశీలించారు. రూ.27 లక్షల వీపీఆర్ నిధులతో ఈ భవన పునర్నిర్మాణం పనులు జరుగుతున్నాయని మణికుమార్ తెలిపారు. ప్రస్తుతం పనులు బెడ్ కాంక్రీట్ స్థాయిలో ఉన్నాయని పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, క్యూరింగ్ సరిగ్గా చేయాలని సూచించారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆయన కాంట్రాక్టర్లను ఆదేశించారు.

## పంచాయతీ స్థలం ఆక్రమించారు



**అల్లూరు, జూన్ 2, ప్రభాతవార్త :** అల్లూరు మండల పరిధి నార్త్ ఆములూరు పంచాయితీలో పంచాయతీ స్థలం ఆక్రమించారని సోమవారం నాడు ప్రజా విజ్ఞ ప్తుల పరిష్కార వేదికలో తాసిల్దార్ కు నార్త్ ఆము లూరు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఆములూరు గ్రామంలోని పోస్ట్ ఆఫీస్ వీధిలో ఏళ్ల తరబడి నడుస్తున్న దారిలో నలుగురు స్థానికులు రేకులు షెడ్డు నిర్మించరని ఆక్రమణ వలన మిగిలిన కుటుంబాలకు దారిలో నడిచేందుకు ఇబ్బందిగా ఉందని పంచాయతీ కార్యదర్శి స్వయంగావచ్చి పంచాయతీ స్థలంలో అక్ర మంగా రేకుల షెడ్డు నిర్మించరు అని నోటీసులు ఇచ్చిన ఆక్రమదారులు లెక్క చేయలేదని గతంలో తమకు వినతిపత్రం ద్వారా తెలియజేశామని మళ్లీ ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదికలో తమ దృష్టికి తీసుకువచ్చామని అల్లూరు తాసిల్దార్ కు గ్రామస్తులు తెలియజేసి న్యాయం చేయవలసిందిగా వేడుకున్నారు

## జన్మనిచ్చిన తల్లిదండ్రులను మరువవద్దు




**కావలిరూరల్, జూన్2 ప్రభాతవార్త :** సమాజంలో జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఎప్పటికీ మరువవద్దని కావలి ఎంపిడిఓ చేవూరు శ్రీదేవి తెలియచేశారు. కావలి లోక్‌అదాలత్ సభ్యులు ఎం.మాల కొండారెడ్డి సహకారంతో జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఎప్పటికి మరువవద్దు అనే కరపత్రాలను సోమవారం ప్రపంచ తల్లిదండ్రుల దినోత్సవం సందర్భంగా కావలి ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ శ్రీదేవి ఆవిష్కరించి మాట్లాడారు. తల్లిదండ్రుల ప్రేమ అమృతంకన్నా తీయనిదని, అక్షయపాత్రలా తరగనిదని తెలిపారు. తల్లియొక్క గౌరవం భూమికంటే మహత్తరమైనదన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను, వృద్ధులను ప్రేమతో, గౌరవంతో వారి సంక్షేమం కొరకు ప్రతిఒక్కరూ పాటుపడాలని కోరారు. లోక్‌అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి మాట్లాడారు. నీకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల కళ్ళల్లో ఎప్పటికీ అశువులు నింపకు, నీ సంతాన ధర్మాన్ని ఎప్పటికీ మరువవద్దని తెలియచేశారు. కన్నతల్లిని, ఉన్నఊరును దారుణంగా నిర్లక్ష్యం చేయడంపై ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులను, వృద్ధులను వృద్ధాశ్రమాలకు పంపకుండా వారిని గౌరవించే సంస్కృతిని పెం పొందించడానికి ప్రతి ఒక్కరూ నిరంతరం కృషిచేయాలని తెలియచేశారు. తల్లిదండ్రుల ఆలోచనలను వారి విజ్ఞానాన్ని చిన్నారులు, విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని ఆదర్శవంతమైన కుటుంబ వ్యవస్థను తీర్చిదిద్దాలని కోరారు. నిర్లక్ష్యానికి గురైన తల్లిదండ్రులు, వృద్ధులు లోక్‌అదాలత్ సేవలను వినియోగించుకుని జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ హంసవేణి తదితరులు పాల్గొని కరపత్రాలను ప్రజలకు పంపిణి చేశారు.

## మంటల్లో కాలిపోయిన కారు

**కలిగిరి, జూలై 2, ప్రభాతవార్త :** కావలినుండి వరికుంటపాడు వెళ్తున్న ఒకారు సోమవారం కలిగిరి మండలం వీరారెడ్డిపాళెంవద్ద మంటల్లో కాలిపోయింది. ప్రత్యక్షుల కథనం మేరకు కావలి వైపునెండి వరికుంటపాడు వెళ్తున్న కారు వీరారెడ్డిపాళెం సమీపానికి రావడంతో రోడ్డు మార్జిన్ ఢీకొని పల్టీలు కొట్టింది. దీనితో కారులో మంటలు వ్యాపించడం అక్కడ ఉన్న వారుగమ నించి డ్రైవర్‌ని కారు నుండి బయటకు తీశారు. కాగా మంటల్లో కారు పూర్తిగా కాలిపోయింది.

## జీవోను ఉపసంహరించుకోవాలి



**ఉలవపాడు, జూన్ 2, ప్రభాతవార్త :** ఇండో సోలార్ భారీ పరిశ్రమ కొరకు మార్చి ఈనెల 25న ప్రభుత్వం కర్రేడు భూములను భూసేకరణ చేయుట కొరకు 43వ జీవోను జారీ చేసినందున ప్రభుత్వం వెంటనే జీవో ఉపస్మరించుకోవాలని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. లేని పక్షంలో ప్రజలు తీవ్ర ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుందని ప్రాణాలైనా ఇస్తాం కానీ సెంటు భూమిని మాత్రం పరిశ్రమల కొరకు ఇచ్చే ప్రసక్తే లేదని బలవంతంగా తీసుకోవాలని ప్రయత్నం చేస్తే ప్రజల నుండి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని శ్రీనివాసులు తెలిపారు. సోలార్ పరిశ్రమను ఏర్పాటు చేసేటువంటి వ్యక్తి పరిశ్రమ పేరుతో ప్రజల భూములను లాక్కొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే విధంగా ప్రయత్నం చేస్తున్నాడని ఇతని పేరుపై ఉండే కంపెనీలన్నీ కూడా బోగస్ కంపెనీ లేనని ఇలాంటి వ్యక్తిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకమైనటువంటి దర్యాప్తు జరిపించాలని బోగస్ కంపెనీల పేరుతో ప్రభుత్వ ప్రజల సొమ్మును దోచుకున్నటువంటి వ్యక్తిని అలాంటి వ్యక్తికి వేల ఎకరాలను ప్రభుత్వం కేటాయించే ప్రయత్నం చేయటం దుర్మార్గమని శ్రీనివాసులు అన్నాడు. పది రోజులలో 43వ జీవోను ఉపసంహరించుకోకపోతే ప్రజలు రోడ్డు ఎక్కాల్సి వస్తుందని, అలాంటి పరిస్థితిని ప్రజలకు కల్పించవద్దని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. కొన్ని వేల ఎకరాలు నిరూపయోగంగా దొనకొండ ఏరియాలో ఉండగా సారవంతమైనటువంటి భూముల జోలికి రావడం ఏమిటని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై సముద్ర తీర ప్రాంతాన్ని పరిశ్రమల కారిడార్‌గా తయారు చేసేందుకు భారీ కుట్ర పన్నుతున్నారని అలాంటి కుట్రలను సముద్ర తీర ప్రాంత ప్రజలు ఐక్యమత్యంతో ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నారని శ్రీనివాసులు తెలిపారు.

## గండిపాలెం హెడ్‌మాస్టర్‌గా రవీంద్ర బాధ్యతలు స్వీకరణ

**ఉదయగిరి, జూన్ 2, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని గంగిపాలెంలోని జడ్పీ ఉన్నత పాఠశాల హెడ్‌మాస్టర్‌గా రత్నంశెట్టి రవీంద్ర సోమవారం బాధ్యత చేపట్టారు. ఈయన రుద్రకోట సోషల్ ఉపాధ్యాయులుగా పని చేస్తూ పదోన్నతి పొందారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. పాఠశాలలో ఎటువంటి లోటుపాట్లు రానివ్వనని ఆయన అన్నారు. ఆయనను పలువురు అభినందనలు తెలిపారు. ఈయన వెంట ఉపాధ్యాయులు మాలకొండారెడ్డి, కాజా మొహిద్దీన్ పాల్గొన్నారు.

## 4వ తేదీన జరిగే వెన్నుపోటుదినం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి



**కావలిరూరల్, జూన్02 ప్రభాతవార్త :** జూన్‌నెల 4వ తేదీన కావలి నియోజకవర్గంలో జరిగే వెన్నుపోటుదినం కార్యక్రమాన్ని కావలి నియోజకవర్గ ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కావలి నియోజకవర్గ వైయస్ఆర్‌పార్టీ ఇన్‌చార్జి, కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కోరారు. కావలి నియోజకవర్గ వైయస్ఆర్‌పార్టీ కార్యాలయం నందు సోమవారం వెన్నుపోటుదినం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అద్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలమేరకు జూన్ 4వ తేదీన కూటమి ప్రభుత్వానికి ప్రజలు పట్టంకట్టి సంవత్సరం పూర్తి అవుతుందని తెలియచేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనేక హామీలను ప్రజలకు ఇవ్వడం జరిగిందని అందులో సూపర్ సిక్స్ పథకాలను, ఇంకా ఏవేవో వాగ్దానాలు చేయడం జరిగిందని తెలియచేశారు. వాటన్నింటిని నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను ఏ విధంగా మోసం చేశారో అందరికి తెలుసునన్నారు. గత వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ పాలనలో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని హామీలను కూడా నెరవేర్చడం జరిగిందని తెలియచేశారు. వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరలా అధికారంలోనికి రానివ్వకుండా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి అనేక హామీలను ఇచ్చి ప్రజలను ఏవిధంగా మోసం చేశారో చూస్తున్నామని తెలియచేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చమని అడిగితే ఏవేవో కారణాలు చెబుతారని, ఆర్థిక పరిస్థితులు బాగోలేవని, వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ విధ్వంసం చేసిందని, కుంటిసాకులు చెబుతూ మోసం చేయడం జరిగిందని తెలియచేశారు. ఈ విధంగా ప్రజలను మోసం చేస్తున్నారు కాబట్టి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన జూన్ 4వ తేదీని వెన్నుపోటుదినంగా రాష్ట్రమంతా జరుపుకోవడం జరుగుతుందని తెలియచేశారు. ప్రతిఒక్కనాయకుడు, కార్యకర్త ముఖ్యంగా ఎవరైతే మోసపోయారో వారందరూ స్వచ్ఛందంగా పాల్గొని నిరసనలు తెలియచేయాలని కోరారు. రాష్ట్రంలో అరాచకపాలన ఏ విధంగా సాగుతుందో, రెడ్‌బుక్ రాజ్యాంగం ఏ విధంగా జరుగుతుందో ప్రజలందరూ చూస్తున్నారని తెలియచేశారు. ముఖ్యంగా అధికారులు రెవిన్యూ, పోలీసు డిపార్టుమెంట్‌లను వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులపై ఉసిగొలిపి ఏ విధంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారో వీటిన్నింటికి నిరసన తెలియచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ వైయస్ఆర్‌సిపి పట్టణ అద్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, వైయస్ఆర్‌సిపి కావలి మండల అద్యక్షులు, జెడ్పిటిసి సభ్యులు జంపాని రాఘవులు, నెల్లూరు వెంకటేశ్వర్లురెడ్డి, కనపర్తి రాజశేఖర్, చెన్ను ప్రసాదరెడ్డి, కుందుర్తి రాజేష్, పేరం వెంకటేశ్వర్లు, తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినోత్సవం ను జయప్రదం చేయండి

**బిట్రగుంట జూన్ 2 ప్రభాతవార్త :** కావలి ఆర్ డి ఓ కార్యాలయం వద్ద ఈ నెల 4 వ తేదీ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్టంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా ప్రజలకు యిచ్చిన హామీలను గాలికి వదిలేసి ప్రజలను మోసం చేసిన విధానానికి నిరసనగా వెన్నుపోటు దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, మండలం లోని పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు జయప్రదం చేయాల్సి నదిగా మండలవైసీపీ కన్వీనర్ ఎం. వీరరఘు యాదవ్ విజ్ఞప్తి చేశారు. కావలి నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జి మాజీ శాసన సభ్యులు శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాలు మేరకు 4 వ తారీకు బుధవారం అందరు కూడా ఉదయం 9 గంటలకు కావలి లోనిమాజీ శాసన సభ్యుల ఇంటికి విచ్చేసి అక్కడనుండి వెన్నుపోటు దినోత్సవం కార్యక్రమం లో పాల్గొనాల్సి నదిగా కోరారు.

## సర్వర్ పనిచేయక ఇక్కట్లు

బిట్రగుంట జూన్ 2 ప్రభాతవార్త : మండలంలోని రేషన్ దుకాణాలలో సర్వర్లు పనిచేయక పోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో వినియోగదారులుకు జవాబు చెప్పలేక సతమతమవుతున్నారు. రేషన్ దుకాణాలలో రేషన్ ప్రారంభం నుండి ఇదే పరిస్థితి నెలకొనడంతో డీలర్లు సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. కనీసం సర్వర్ ఎప్పుడు వస్తుందో కూడా అధికారులు చెప్పలేని పరిస్థితి నెలకొనడంతో అయోమయం నెలకొంది. ఇకనైనా అధికారులు స్పందించి వినియోగదారులు దుకాణాల వద్ద పడికాపులు కాయకుండా సర్వర్లు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



**కందుకూరు, జూన్ 2, ప్రభాతవార్త :** అర్హులైన నిరుపేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు స్థలాన్ని కేటాయించి ఇల్లు కట్టుకోవడానికి రూ.5లక్షల రూపాయలు మంజూరు చేయాలని పట్టణంలో సీపీఐ కార్యాలయం నుండి మండల తహశీల్దార్ కార్యాలయం వరకు సీపీఐ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో నిరసన చేపట్టి తహశీల్దార్ లావణ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్‌బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వంలో నిరుపేదలకు చాలీ చాలని స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టుకునేందుకు వీలు లేకుండా నగదు ఇవ్వడం జరిగిందని, ఆ సమయంలో మేము అధికారంలోకి వస్తే ప్రతి ఒక్క నిరుపేదలకు న్యాయం జరిగేలా స్థలాన్ని కేటాయించి కట్టుకునేందుకు వీలుగా డబ్బులు ఇస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటుతున్న పేదలకు ఇచ్చిన హామీ నెరవేర్చకపోవడం సరైనది కాదని ఆయన అన్నారు. సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి పి.బాలకోటయ్య మాట్లాడుతూ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెలల గడుస్తున్న ఎందుకు అమలు చేయడం లేదో కూటమి ప్రభుత్వం నాయకులు పేదలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిందని, రాష్ట్ర అభివృద్ధి చేయడానికి ఎటువంటి నగదు మిగల్చలేదని చెప్పిన నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎలా నెరవేరుస్తారని ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన ప్రశ్నించారు. నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టుకునేందుకు అవసరమైన ఇసుక, సిమెంట్‌తో పాటు అవసరమైన వాటిని ఉచితంగా అందించాలని ఆయన కోరారు. గతంలో టీడీపీ ప్రభుత్వం నిరుపేదలకు కేటాయించిన టిడ్కో ఇళ్లను వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించినప్పుడు టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు అందించే వరకు గలమెత్తే పోరాడింది. సీపీఐ పార్టీనేనని ఆయన అన్నారు. ఇప్పటికే పలుమార్లు నిరుపేదలకు ఇల్లు కేటాయించాలని సబ్ కలెక్టర్‌కి అర్జీలు ఇవ్వడం జరిగిందని, వెంటనే వాటిని పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు స్థలం కేటాయించి ఇల్లు నిర్మించేందుకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కే.మురళి, వై.ఆనంద మోహన్, నత్తా రామారావు, బొల్లోజుల బాల బ్రహ్మచారి, సీపీఐ నాయకులు ఉప్పుటూరి మాధవరావు, కోటేశ్వరరావు, చేవూరి దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా వేదికలో అర్జీలు తహసిల్దార్



**కొడవలూరు,జూన్ 2 ప్రభాతవార్త :** స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా వేదిక పరిష్కారం కార్యక్రమానికి మండల ప్రజలు వారి సమస్యలపై తహసిల్దార్ కె.స్ఫూర్తి రెడ్డికి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ రకాల సమస్యలపై వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు తెలియపరిచి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అదే విధంగా ప్రజా వేదిక కార్యక్రమానికి వివిధశాఖ అధికారులకు పాల్గొన్నారు. అనంతరం వీఆర్వోలతో సమావేశం ఏర్పాటు చేసి రేషన్ సరుకులు ఏ విధంగా పంపిణీ చేస్తున్నారో గమనించాలి, అలాగే అవినీతికి పాల్పడిన డీలర్లును గుర్తించి సమాచారం అందజేసిన తదుపరి పై అధికారులకు తెలియపరచి చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సారంగపాణి, మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ శ్రీలక్ష్మి, హౌసింగ్ ఏఈ ముక్తార్ భాష, ఐసిడిఎస్ సూపర్వైజర్లు నాగభూషణమ్మ, నిర్మల, ఏపీఎం కృష్ణవేణి, ఏఎస్ఓ గాయత్రి, మండల విఆర్వోలు పాల్గొన్నారు.

## కీటక జనతా వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమం

**ఉదయగిరి, జూన్ 2, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాల నందు మలేరియా నివారణ మాసోత్సవాలలో భాగంగా జిల్లా మలేరియా అధికారిణి ఈ.హుస్సేనమ్మ ఆదేశాల మేరకు ఉదయగిరి మలేరియా సబ్ యూనిట్ అధికారి షేక్ బాబు ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారులతో కలిసి పేషెంట్స్ కీటక జనిత వ్యాధులపైన అవగాహన కార్యక్రమం ముందు రాత్రుల్లో నిద్రపోయే సమయంలో దాన్ని శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే లేత రంగు దుస్తులు ధరించవలెనని దోమ తెరలు వాడవలనని ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిబద్ధతతో పాటిం చాలని ఇంటి పరిసరా లలో నీటి నిల్వలు లేకుండా చూడాలని అవగాహన కల్పించి కరపత్రాలను బట్వాడా చేయడం జరిగింది. డాక్టర్ మరియా ప్రశాంత్ డాక్టర్ షిఫ్ట్‌రా భాను, డాక్టర్ సింధూర, బి.వెంక టేశ్వర్లు, ఎల్టి కాజా నవాజ్, వి.మురళి, ఆశా కార్యకర్తలు, ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




CLASSIFIEDS
వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME
★ I, MUDAM SANDANI (Old Name) S/O KAHASIM BUDE SAHEB MUDAM, born on (04/05/1970) residing at B-13-174, Khaja Nagar, Buchireddypalem, Nellore District (A.P)- 524305 have changed my name to SHAIK MUDAM SANDANI (New Name)
(Ro.No. 8582)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## తాగునీటి కుళాయి పన్నులను ప్రతిరోజు విధిగా వసూలు చేయండి : కమిషనర్ వై.ఓ నందన్





**నెల్లూరు కార్పొరేషన్,జూన్ 2 ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో తాగునీటి కుళాయి పన్నులను ప్రతిరోజు విధిగా వసూలు చేయాలని అధికారులు, సచివాలయ కార్యదర్శులను కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. వారాంతపు సమీక్షలో భాగంగా ఇంజనీరింగ్, హౌసింగ్, టిడ్కో విభాగాలతో కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విధులలో ప్రతి ఒక్కరు చురుకుగా పాల్గొనాలని, అలసత్వం వహించరాదని సూచించారు.ప్రతి ఒక్క అమెనిటీస్ కార్యదర్శి, ఏ.ఈలు ఉదయం 6 గంటలకు క్షేత్ర స్థాయిలో ఉండి తాగునీటి సరఫరాను పర్యవేక్షించాలని, తాగునీటి కుళాయిల లీకేజీలను, విద్యుత్ వీధి దీపాలు క్రమం తప్పకుండా నిర్దేశించిన సమయానికి వెలిగేలా పర్యవేక్షించాలని సూచించారు. సచివాలయ పరిధిలోని తాగునీటి కుళాయి కనెక్షన్లు, విద్యుత్ వీధిదీపాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనధికార కుళాయిలను పన్ను పరిధిలోకి తీసుకురావాలని, వాటికి సంబంధించిన చలానాలను సచివాలయాలలోనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఏ.సి బస్ షెల్టర్లను క్రమం తప్పకుండా గమనిస్తూ, షెల్టర్లు దుర్వినియోగం కాకుండా పూర్తి బాధ్యతలతో పర్యవేక్షించాలని ఆదేశించారు.ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం కింద రెండు రూపాయలకే 20 లీటర్ల తాగునీటిని అందజేస్తున్న కేంద్రాల గురించి స్థానిక ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ సూచిం చారు .ఈ సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్. ఈ. రామ్ మోహన్ రావు,ఈ.ఈలు శేషగిరిరావు, రహంతు జానీ, నగరపాలక సంస్థ, హౌసింగ్ విభాగాల ఈ.ఈ లు, డి.ఈ.ఈ లు, ఏ.ఈ లు, వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్న పిల్లల్ని కోవిడ్‌కు దూరంగా ఉంచుతాం

### - పలు సూచనలు చేసిన డాక్టర్ ఉదయ కీర్తి



**నెల్లూరు,జూన్ 2,ప్రభాతవార్త -వైద్యం** దేశంలో కోవిడ్ మహమ్మారి మరోసారి విస్తరిస్తున్న నేపథ్యంలో చిన్న పిల్లలపై ఈ వైరస్ యొక్క ప్రభావం గురించి తల్లిదండ్రులు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారని, ప్రత్యేకించి పిల్లల విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే కోవిడ్ మహమ్మారి నుండి వారిని దూరంగా ఉంచుకునే అవకాశం ఉందని, నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఉదయ కీర్తి సూచించారు. కోవిడ్ మళ్లీ మళ్లీ విజృంభిస్తున్న తరుణంలో పిల్లలకు కోవిడ్ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్స గురించి వివరించారు. సాధారణంగా పెద్దలతో పోలిస్తే చిన్న పిల్లల్లో కోవిడ్ వైరస్ తేలికపాటి లక్షణాలతో కనిపిస్తుందని, జ్వరం, దగ్గు జలుబు, ఒంటి నొప్పులు వంటి సాధారణ లక్షణాలు మాత్రమే ఉంటాయని తెలియజేశారు. కొంత మంది పిల్లల్లో రుచి లేదా వాసన కోల్పోవడం కూడా గమనించవచ్చని పేర్కొన్నారు. కొందరు పిల్లల్లో కోవిడ్ వైరస్ వ్యాప్తి అధికంగా ఉండే అవకాశం ఉందని, ముఖ్యంగా ఊపిరితిత్తుల సమస్యలు, గుండె జబ్బులు, స్థూలకాయం వంటి సమస్యలు ఎదుర్కొనే వారికి వైరస్ వ్యాప్తి అధికంగా కనిపిస్తుందన్నారు. తరచుగా జ్వరం రావడం, దగ్గు జలుబు, ముక్కు కారడం, గొంతు నొప్పి, తలనొప్పి, అలసట, వాంతులు, విరేచనాలు, రుచి- వాసన కోల్పోవడం, చర్మంపై దద్దుర్లు, కళ్ల కలక వంటి లక్షణాలు ఉన్న పిల్లలను వారి తల్లిదండ్రులు వెంటనే చిన్న పిల్లల వైద్యుల వద్దకు తీసుకెళ్లి కోవిడ్ పరీక్షలను నిర్వహించుకోవాలన్నారు. ఈ లక్షణాలే కాకుండా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడటం, గుండె నొప్పి, ఛాతిలో బిగుతూగా ఉండటం, మనిషి ఆందోళనగా ఉండటం, తీవ్రమైన కడుపునొప్పి, ముఖం, పెదవులు నీలి రంగులోకి మారడం లాంటి లక్షణాలు పిల్లల్లో కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. పిల్లలకు కోవిడ్ నిర్ధారణ అయితే ఇంట్లోనే విశ్రాంతి తీసుకోవాలని, తగినంత ద్రవ ఆహారం తీసుకుంటూ పారా సెటమాల్ లేదా ఐబుప్రోఫెన్ వంటి మదులు వాడితే సరిపోతుందని, పరిస్థితి తీవ్రంగా ఉంటే ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకోవాలని డాక్టర్ ఉదయ కీర్తి సూచించారు. అర్హత గల పిల్లలకు కోవిడ్ టీకాలు వేయించాలని, టీకా వ్యాధి తీవ్రతను తగ్గించడంలో సహాయపడుతుందని వెల్లడించారు. బహిరంగ ప్రదేశాల్లో పిల్లలు తప్పనిసరిగా మాస్క్ ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని తరచుగా పిల్లలు చేతులు శుభ్రం చేసుకుంటూ శానిటైజర్ వాడేలా చూసుకోవాలని వైద్యులు తల్లిదండ్రులకు సూచించారు. జ్వరం, దగ్గు ఉన్న వారికి దూరంగా ఉండాలని, ఇంట్లోకి గాలి భాగా వచ్చే విధంగా తలుపులు తెరిచి ఉంచాలన్నారు. సరైన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పిల్లలను కోవి డ్ వైరస్ నుండి సురక్షితంగా రక్షించుకోవచ్చుని, ఏ చిన్న అనుమానం వచ్చిన 24 గంటలు అందుబాటులో ఉండే మెడికవర్ హాస్పిటల్‌ను సంప్రదించవచ్చని డాక్టర్ ఉదయకీర్తి పిలుపునిచ్చారు.

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

### : జిల్లా ఎస్.పి. జి. కృష్ణకాంత్



**నెల్లూరు క్రైమ్, జూన్ 2, ప్రభాతవార్త :** స్థానిక ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహిం చారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరి ష్కరించాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో జిల్లా యస్.పి. మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 104 ఫిర్యాదులు అందాయి. కోవూరు పరిధికి చెందిన యువతిని అదే ప్రాంతానికి చెందిన రషీద్ అనే వ్యక్తి ప్రేమి స్తున్నానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి మాయ మాటలు చెప్పి ప్రస్తుతం అడిగితే ఫోన్లో ఉన్న వీడియోలు చూపించి బెదిరిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అదేవిధంగా సంగం పరిధికి చెందిన యువతిని అదే ప్రాంతానికి చెందిన అనిల్ అనే వ్యక్తి వెంటపడి వేధిస్తూ ఇంటికి వచ్చి బెదిరిస్తున్నాడని పలుమార్లు కౌన్సిలింగ్ నిర్వహించిన తన ప్రవర్తన మారలేదని, చెడు ఉద్దేశంతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని తన వల్ల ప్రాణహాని ఉందని రక్షించాలని కోరారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్ సౌజన్య, కావలి డిఎస్పిపి.శ్రీధర్, ఎస్‌బి 1 సిఐ వెంకటేశ్వరరావు, ఎస్‌బి 2 సిఐ శ్రీనివాసరెడ్డి, వెల్ఫేర్ ఆర్ఐ రాజారావు కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నెల్లూరులో డిఆర్ఐ అధికారుల తనిఖీలు



**నెల్లూరు క్రైమ్ జూన్ 2 ప్రభాతవార్త :** నెల్లూరులో సోమవారం ఉదయం కర్ణాటక నుండి వచ్చిన డిఆర్ఐ అధికారులు బంగారు దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. బంగారు వ్యా పార ప్రధాన కూడలి అయిన స్థానిక మండపాలవీధిలో ఓ ప్రముఖ వెండి వస్తువుల దుకాణంలో ఈ తనిఖీలు జరిగాయి. నగరం లో అనధికారికంగా వెండి అమ్మకాలు జరుగుతున్నాయనే క్రమంలో ఈ దాడులు జరిగినట్లు తెలు స్తోంది. కేవలం ఒక షాపులో రోజుకు 100 కేజీలు వెండి అమ్మకాలు జరుపుతున్నట్లు సమాచారం వీఆర్ఐ అది. కారుల వద్ద ఉండటంతో ఈ తనిఖీలు చేపట్టినట్టు భావిస్తున్నారు. ఆ షాప్‌కి సంబంధించి ఇతర దుకా ణాల యాజమాన్యాలతో హ వాలా జరుపుతున్న సమాచారంపై కూడా డిఆర్ఐ అధికారుల వద్ద స్పష్టమైన ఆధారాలు ఉన్నట్లు విశ్వ సనీయ సమాచారం. తనిఖీల వివరాలను వెల్లడించడానికి డిఆర్ఐ అధికారులు నిరాకరించారు. డిఆర్ఐ అధికారుల తనిఖీల సమాచారం చుట్టుపక్కల దుకాణాలకు తెలియడంతో అందరూ తమ దుకాణాలను మూసివేసి వెళ్లిపోవడం గమనార్హం. తనికెల సమయంలో మండపాల వీధిలో ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది.

## జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో సత్తాచాటిన ఓవెల్ విద్యార్థులు



**నెల్లూరు,జూన్2 ప్రభాతవార్త -విద్య** సోమవారం విడుదలైన జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో నగరంలోని స్థానిక మాగుంట లేఅవుట్‌లోని ఓవెల్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచి సత్తా చాటారు. ఎం.వి.ఎస్‌హేమంత్ 890,బి.బాలసుబ్రహ్మణ్యం2164,ఎం.మోహనప్రియ 2348, ఆర్.యశ్వంత్ 2673, వి.బాలహర్షిత5111, ఎం.చరణ్‌తేజరెడ్డి 5145, వై.వెంకటచరణ్ తేజ 6333,ఎ.దుర్గహనుమంత్ ప్రసాద్ 7263, ఇ.కృష్ణవంశీ 9476, ర్యాంకలు సాధించారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక కళాశాలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓవెల్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ రంగిశెట్టి వేణు మాట్లాడుతు తమ విద్యార్థులు జాతీయస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించటం గర్వకారణమన్నారు. జాతీయస్థాయి ఉత్తఅధ్యాపకులచే శిక్షణ, నూతన టెక్నాలజీ వినియోగం, ఒత్తిడి లేని విద్యను అందిచటం వంటివి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు దోహదపడ్డాయన్నారు. ఇంతటి విజయాలు సాధించేందుకు కృషిచేసిన అందరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సిఈఓ ఆర్.ప్రమీల, జిఎం మహదేవ్, ఇడి బాలు, ఎజిఎం గంగాధర్, ఎం.విద్య, సిబ్బంది సుధీర్, పి.రాము, రఘురాంతదితరులు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డిలో మార్పు ఇక అనుమానమే : ఎమ్మెల్యే



**నెల్లూరు, జూన్ 2, ప్రభాతవార్త- వైద్యం** తెనాలిలో రౌడీషీటర్లను జగన్‌రెడ్డి పరామర్శిస్తున్నారని, ఆయనలో ఇక మార్పు అనుమాన మేనని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడారు. ఏడాది క్రితం ప్రజలిచ్చిన చారిత్రక తీర్పు గుణపాఠం ఇంకా జగన్‌రెడ్డిమైండ్‌కి ఎక్కినట్టుగా లేదు. సీఎం పదవికి ఎలాగు వన్నె తేలేకపోయిన ఆయన మాజీ సీఎం గౌరవాన్ని కూడా కాపాడుకోలే కపోతున్నాడన్నారు. తెనాలిలో రౌడీషీటర్లకు పోలీసులు ఇచ్చిన ట్రీటెనంట్‌ను రాష్ట్ర మంతా హర్షిస్తోందన్నారు. శాంతిభద్రతలను కాపాడేందుకు అలాగే కఠినంగా వ్యవహారించాలని కోరుకుంటోందన్నారు. జగన్‌రెడ్డి మాత్రం గంజాయి గ్యాంగ్‌ను, బ్లేడ్‌బ్యాచ్‌ను,ఆడ బిడ్డలను వేధించిన వారికి అండగా ఉంటాననడం సిగ్గుచేటన్నారు. 9 కేసుల్లో నిందితులు, రౌడీషీటర్లయిన వారిని పరామర్శించేందుకు తెనాలి వెళ్లాలను కోవడం దుర్మార్గం. 11 సీట్లకు పరిమితమైనా రాని మార్పు ఇక భవిష్యత్తులోనూ రావడం అనుమానమేనని అన్నారు.

## ప్రసన్నను అభినందించిన మొయిళ్ల గౌరి



**కోవూరు, జూన్ 2 ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి వైసీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నూతనంగా వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలుగా నియమితులైన మొయిళ్ల గౌరి సోమవారం వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వైసీ పీ రాష్ట్ర పీఏసీ సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని మర్యా దపూర్వకంగా కలిసి పూలమొక్కతో కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న పలువిషయాలపై చర్చించుకున్నారు. ఈకార్యక్రమంలో మొయిళ్ల సురేష్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## వెన్నుపోటు దినంపై మాజీ మంత్రి ప్రత్యేక సమీక్ష



**కోవూరు, జూన్ 2 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రంలో జూన్ 4న బుధవారం నిర్వహించనున్న వెన్నుపోటు దినం కార్యక్రమానికి సంబంధించి మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రత్యేకంగా సమీక్షించారు. కోవూరులోని వైసీపీ కార్యాలయంలో సోమవారం ఆయన నియోజకవర్గ పరిధిలోని ప్రధాన నేతలతో ఈ వెన్నుపోటు దినం కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, తదితర అంశాలపై ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరినీ ఆహ్వానించాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత వాగ్దానాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ మన్నారు. స్థానిక బజార్ సెంటర్‌లో ప్రారంభమైన ఈ నిరసన ర్యాలీ ఆర్అండ్‌బీ అతిథి గృహం వరకు సాగేలా సంబంధిత నాయకులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన ఏయే కార్యక్రమాలు ఎవరు చేపట్టాలో ప్రత్యేకంగా సమీక్షించారు. వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, వైస్‌ఎంపీపీ నరసింహులురెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బాలశంకర్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, జుబేర్ బాషా, ఉన్నారు.

## జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో విశ్వసాయి విజయకేతనం



**నెల్లూరు, జూన్ 2, ప్రభాతవార్త-విద్య :** సోమవారం విడుదలైన జెఇఇ అడ్వాన్స్‌డ్ 2025 ఫలితాల్లో నగరంలోని స్థానిక మాగుంట లేఅవుట్‌లోని విశ్వసాయి జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించి విజయకేతనం ఎగురవేశారు. సిహెచ్.సాయిరూపేష్, 2298, జి.కైలేష్‌రెడ్డి 3391, యూ.కుశ్వంత్ కుమార్10708, ర్యాంకులు సాధించి సత్తాచాటారు.ఈ సందర్భంగా ర్యాంకర్లకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వసాయి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతు జాతీయస్థాయిలో తమ విద్యార్థులు ఉత్తమర్యాంకులు సాధించటం గర్వకారణమన్నారు. రానున్న రోజుల్లో ఈ విద్యార్థులు మరింత ఉన్నత స్థాతికి చేరుకోవాలని కోరారు. అనంతరం ర్యాంకులు సాధించినవిద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి అబినందించారు.ప్రిన్సిపాల్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## పైనాన్స్ వేధింపులు తట్టులేక వ్యక్తి ఆత్మహత్య

**కలిగిరి, జూన్ 2, ప్రభాతవార్త :** ఫైనాన్స్ వేధింపులు తట్టుకోలేక కొమరం రత్తయ్య (35) అనేవ్యక్తి మృతి చేసుకున్న సంఘటన కలిగిరి మండలంలోని బట్టువారిపాళెంలో చోటు చేసుకుంది.మృతుని బందువులు,స్థానికులు తెలిపిన వివరాల మేరకు బట్టువారిపాలెంకు చెందిన మృతుడు రత్తయ్య సోమవారం ఇట్లో ఆత్మ హత్య చేసుకునట్లు సానికులు పేర్కొన్నారు. కుటుంబలో సమస్యలు ఆర్థిక ఇబ్బందులు ఉన్న రత్తయ్య ఫైవ్‌స్టార్ ఫైనాన్స్‌లోరు 3.25లోలు అప్పుతీసుకున్నాడు. అయితో కట్టవలసిన అప్పులో గత 8మాసాల నుండి వాయిదాలు చెల్లించకపోవడం ఫైనాన్స్‌వారు వత్తిళ్ల అదికమవ్వడంతోపాటుమృతుని ఇంటిగోడపై ఈ ఇల్లు ఫైనాన్స్‌లో ఉందంటూ ఎవరూ ఈ ఇల్లుకొనరాదంటూ గోడపై రాతలు రాయడం జరిగింది.దీనితో ఓ పక్క అప్పులబాద, మరోపక్క కుటుంబ సమస్యలు ఇవిచాలవన్నట్లు ఫైనాన్స్ వేధింపులు కలవడంతో తట్టుకోలేని మృతుడు సోమవారం ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరివేసు కొని మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా మృతునికి బార్య,ఇద్దరు పిల్లలుఉన్నారు. మృతుని స్వగ్రామం జలదంకి మండలం వేణుగోపాలపురంకాగా బట్టువారిపాలెంకు కల్లుగీతకైవచ్చినట్లు స్థానికులు తెలిపారు.

## కేసుల దర్యాప్తుల్లో ఆధునిక పరిజ్ఞానం ఉపయోగించుకోవాలి

### - గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి



**నెల్లూరు క్రైమ్, జూన్ 2, ప్రభా తవార్త** కేసు దర్యాప్తులలో ఆధునిక పరి జ్ఞానాన్ని ఉపయో గించుకొని కేసుల ను దర్యాప్తు చేయాలని గుంటూరు రేం జ్ ఐజి సర్వ శ్రేష్టత్రిపాఠి పేర్కొ న్నారు .జిల్లా పోలీస్ కార్యాలయంలో టౌన్, రూరల్ పోలీసు అధికారులతో జిల్లా ఎస్.పి. జి కృష్ణకాంత్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ప్రస్తుత పరిస్థితులు, తీసు కోవా ల్సిన చర్యలను ఆరాతీసి, పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ పాతనేరస్థులు, రౌడీమూకలు, సస్పెక్ట్స్, కెడి, బిసిలు శాంతి భద్ర తలకు విఘాతం కలిగిస్తే ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించవద్దని స్పష్టం చేశారు. బైండోవర్‌ను అతిక్ర మిస్తే జరి మానా కట్టించడం లేదా ఆస్తులు జప్తులు చేయాలన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, మహిళలకు సంబంధించిన ఫిర్యాదులు పట్ల అలసత్వం వద్దని, మిస్సింగ్ కేసులను ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వెంటనే చేధించాలని ఆదేశించారు. కొత్త న్యాయ చట్టాల మీద ప్రతీ ఒక్కరు పరిపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, రాత్రి పూట అన్ని స్టేషన్లలలో గస్తీలు ముమ్మరం చేయాలనీ, అనుమానితుల వేలిముద్రలు సేకరించాలని సూచనలిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రమాదాలు ఎక్కువగా జరిగే సమయం, ప్రాంతాలను విశ్లేషించి, ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో పెండింగ్ కేసులు తగ్గించుటకు తీసుకుంటున్న ప్రణాళికలు, చర్యలను జిల్లా ఎస్పీ వివరించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ సిహెచ్ సౌజన్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 4 న పెన్షన్, జీపీఎఫ్ అదాలత్

### - జూన్ 5న వింజమూరులో పెన్షన్, జీపీఎఫ్ అదాలత్..

### - హాజరు కానున్న ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శాంతిప్రియ



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 2, ప్రభాతవార్త** జూన్ 4 వ తేదీ బుధవారం నెల్లూరు జిల్లాలో పెండింగ్లో ఉన్న పెన్షన్, జీపీఎఫ్ కేసులను సమీక్షించడానికి అకౌంటెంట్ జనరల్ ఆధ్వర్యంలో అదాలత్ నిర్వహి స్తున్న ట్లు రాష్ట్ర ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ ఎస్. శాంతిప్రియ సోమవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. నెల్లూరులోని కస్తూర్బా కళా క్షేత్రంలో ఉదయం 10 గంటలకు జిల్లా పరిధి లోని పెన్షన్, జీపీఎఫ్ అదాలత్ జరుగుతుందని, అదే విధంగా జూన్ 5వ తేదీన వింజమూరు ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా అధికారులు, డిడిఒలు వారి కార్యాలయాల్లో, శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న పెన్షన్ కేసులు, పెన్షన్ అనుబంధ సమస్యల వివరాలతో హాజరుకావాలని సూచించారు. పెండింగ్లో ఉన్న పెన్షన్స్ జిపిఎఫ్ కేసులను సమీక్షించి అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. వివిధ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగుల పెన్షన్ ప్రతిపాదనలు పదవీ విరమణ తేదీకి ముందే సంబంధిత జిల్లా డ్రాయింగ్ అండ్ పంపిణీ అధికారులు వారి పెన్షన్ పత్రాలను సమర్పించే విధంగా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం ద్వారా రాష్ట్రంలో ఇప్పటివరకు విశాఖపట్నం, చిత్తూరు, కర్నూలు, కడప, పాడేరు, తిరుపతి, ఏ.పి. సెక్రటేరియట్ వెలగపూడి, ఏ.పి. డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మంగళగిరి, రాజమండ్రిలలో పెన్షన్ జిపిఎఫ్ అదాలత్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు శాంతిప్రియ తెలిపారు. పెన్షన్ జిపిఎఫ్ అదాలత్ కార్యక్రమంలో అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నుంచి అధికారులు, సిబ్బంది హాజరవుతున్నట్లు తెలిపారు.జిల్లాలోని పెన్షనర్లు, జిల్లా అధికారులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమెకోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరీ అధికారిగంగాద్రి, నోడల్ అధికారిగా హాజరవు తారని ఆమె తెలిపారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను అరికట్టేందుకు చర్యలు



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 2, ప్రభాతవార్త :** సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే అనర్థాలపై ముమ్మరంగా అవగాహన కల్పించాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ కె కార్తీక్ అధికారులకు సూచించారు. ఈనెల 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలపై కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో అర్జీదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాస్థాయి అధికారులందరూ తమ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతినెలా నిర్వహించే జిల్లా పరిశ్రమల ఎగుమతులు ప్రోత్సాహక కమిటీ సమావేశంలో ప్లాస్టిక్ నిర్మూలనను ఒక అజెండాగా చేర్చి ఎప్పటికప్పుడు ప్లాస్టిక్ నివారణకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలందరూ కూడా పర్యావరణ పరిరక్షణకు, భవిష్యత్ తరాల ప్రయోజనాల కోసం సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను అరికట్టేందుకు తమ వంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ అశోక్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈసారి ప్లాస్టిక్‌ను అరికట్టాలనే థీమ్‌తో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మనం ఒకసారి వాడిపడేసే డిస్పోజబుల్ గ్లాసులు, పాలిథిన్ కవర్లు, ప్లాస్టిక్ స్పూన్లు మొదలైన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ భూమిలో కరిగిపోకుండా తిరిగి మన ఆహారంలో చేరి అనేక ప్రమాదకర వ్యాధులకు కారణమవుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వలన కలిగే నష్టాలు, ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించే వస్తువులపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 4న అన్ని మున్సిపాలిటీ కేంద్రాల్లో పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిర్మూలనపై సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 5న నెల్లూరునగరంలో ప్రజాప్రతినిధులు, స్వచ్ఛందసంస్థలతో కలిసి గ్రీన్‌ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. అనంతరం క్లాత్ బ్యాగులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, డిఆర్‌డిఎ, డ్వామా, ఎపిఎంఐపి పీడీలు నాగరాజకుమారి, గంగాభవాని, శ్రీనివాసులు, వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నాసేన కోసం నావంతు జనసేన పార్టీకి

### చదలవాడ లక్ష రూపాయాలు విరాళం



**సంగం జూన్ 2 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ డిప్యూటి సిఎం కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు నచ్చి 2014 నుండి తన దైన శైలిలలో ఆత్మకూరు నియోజకర్గం సీనియర్ నాయకులు చదలవాడ హరీష్‌కుమార్ నియోజకర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలుచేస్తున్నారు. నాసేనకోసం నావంతు జనసేన పార్టీకి లక్ష రూపాయాలు విరాళాం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిట్కోచైర్మన్ జిల్లా జనసేనపార్టీ పర్యవేక్షకులు వేములపాటి అజయ్‌కుమారి సూచనల మేరకు జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి ,శాసనమండలి సభ్యులు కొణిదల నాగబాబుకి ఇవ్వడం జరిగింది. చదలవాడ హరీష్ కుమార్ మాట్లాడుతు రానున్న రోజుల్లో ఆత్మకూరు నియో జకర్గంలో మరెన్నో సేవా కార్యక్రమాలు మరియు జనసేన పార్టీ బలోపేతంకి కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## అత్యంత దారుణంగా హత్య చేయబడ్డ నరసింహ శరీర భాగాలు వెలికితీత





**లింగసముద్రం, జూన్ 2, ప్రభాతవార్త** నిమ్మ తోటలో పని చేసేందుకు వచ్చిన వ్యక్తి చేతిలో దారుణ హత్యకు గురైన నరసింహ శరీర భాగాలను పోలీసులు గుర్తించారు. మూడు రోజులు క్రితం కనిపించకుండా పోయిన నరసింహంను తన నిమ్మతోటలోనే మొద్దు కత్తితో చంపి శరీర భాగాలను వేరు చేసి పక్క పొలంలోనే ఉన్న బోరు బావిలో వేశానని కూలి పనికి వచ్చిన చలంచర్ల బ్రహ్మయ్య పోలీసులకు చెప్పాడు. సోమవారం తహశీల్దార్ సీతామహాలక్ష్మి పంచనామ నిర్వహించారు. ఆమె ఆధ్వర్యంలో గుడ్లూరు సీఐ మంగారావు కందుకూరు సీఐ వెంకటేశ్వర్లు, లింగ సముద్రం ఎస్సై నారాయణలు బోరుబావిని ప్రొక్లైన్ తో సమాంతరంగా గుంతతీయించారు. 20 అడుగులు ఉన్న కేసింగ్ పైపుకు సమాంతరంగా గుంత తీసి పైపును తీయడంతో అందులో ఉన్న నరసింహ విడిబాగాలను బయటకు తీశారు. కేసింగ్ పైపులు వేసిన విడిబాగాలు కిందకి వెళ్లిపోవడంతో కొన్ని శరీర భాగాలు మాత్రమే బయటకు తీశారు. వాటితో పాటు నరసింహం దుస్తులు కూడా బయటకి తీయడం జరిగింది. ఘటన జరిగిన ప్రదేశం లోనే వైద్యులు శవపంచనామ నిర్వహించారు. మృతుని విడిభాగాలను పోలీసులు కుటుంబ సభ్యులకు అందజేశారు.

## ఆ చేతి పంపుకు మరమ్మత్తులు చేయండి



**ఉదయగిరి, జూన్ 2 ,ప్రభాతవార్త** పట్టణంలోని తహశీల్దార్ కార్యాల య ఆవరణంలో ఉన్న ఓ చేతిపంపుకు మరమ్మత్తులు చేయాలని స్థానికులు ప్రజలు కోరుతున్నారు.చేతిపంపుకున్న హెడ్‌తుప్పుపట్టి మరమ్మత్తులకు గురైంది.బోరింగ్‌కొడు తున్నప్పుడుఊగుతుంది.దీంతో ఏక్షణమైనా విరిగిపోతుందని ప్రజలు భావిస్తున్నారు.నీటి కోసంవచ్చిన ప్రజలకు కొంతఅసౌకర్యం కలుగుతుంది.అధికారులు స్పందించి వెంటనే మరమ్మత్తులు చేయాలనిప్రజలు కోరుతున్నారు.

## 11 కెవి విద్యుత్ స్తంభాన్ని లారీ ఢీకొని ఇద్దరు మృతి





**విడవలూరు, జూన్ 2, ప్రభాతవార్త** మండలం ముదివర్తి గ్రా మంలో 11 కెవి విద్యుత్ తీగల తగిలి ఇద్దరు వ్యక్తులు అక్కడి కక్కడే మృతి చెందారు. వివరాలు ఆదివారం రాత్రి ముదివర్తి గ్రామంలో రొయ్యల గుంటలకు పాండిచేరి లోని గోల్డెన్ సీడ్ కంపెనీ నుండి రొయ్యల పిల్లలను తరలించే క్రమంలో ఓ రైతు రొయ్యల గుంటలకు రెండు లారీలు అన్లోడ్ చేసే సమయంలో తమిళనాడు రాష్ట్రం విల్లు పురం జిల్లాకి చెందిన వైద్యనాథన్, మణి వ్యక్తులు మృతి చెందారు.11 కె.వి విద్యుత్ స్తంభం వైరు తెగి లారీపై పడడంతో డ్రైవర్ కరెంటు షాక్‌తో చనిపోగా ఇంకొక డ్రైవర్ అతనిని కాపాడే క్రమంలో కరెంటు షాక్ తగిలి అతను కూడా చనిపోయాడు. తెలుసుకున్న స్థానిక ఎస్సై నరేష్ సంఘటన చేరుకుని పరిశీలన చేసి మృదేహాలను నెల్లూరు ప్రభుత్వ వైశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.